**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**
**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,
**తేదీ : 19 సెప్టెంబర్, 2017.**

**అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు,**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
విజయవాడ.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, రాష్ట్రకమిటీ సభ్యులు వి.వెంకటేశ్వర్లు అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ వారిని కలిసి ఇచ్చిన వినతి పత్రాన్ని ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**ఆర్యా!**

**విషయం : శ్రీకాకుళం జిల్లాలో అరెస్టు చేసిన సిపిఐ(యం) మరియు ప్రజాసంఘాల నాయకులను తక్షణమే విడుదల చేయుట, అక్రమంగా పెట్టిన కేసులను రద్దుచేయుట గురించి...**

శ్రీకాకుళం జిల్లాలో వంశధార నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని ప్రజలు స్వచ్ఛందంగానే ఆందోళన చేస్తున్నారు. వీరికి మద్దతుగా ప్రజాస్వామ్య పద్ధతుల్లో మా పార్టీ వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేయడం జరుగుతుంది. అరాచకం, దౌర్జన్యం చేయడం మా పార్టీ పద్ధతికాదు. ఆ జిల్లాలో ఏ చిన్న సమస్యపై ఆందోళన చేసినా, ముఖ్యమంత్రి, మంత్రులు పర్యటనకు వెళ్ళినా అన్యాయంగా, అక్రమంగా మా నాయకుల ఇళ్ళపై దాడిచేసి ముందస్తు అరెస్టులు చేస్తున్నారు. ఈ కారణంగా కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.

నిన్న (సెప్టెంబర్ 18న) వంశధార నిర్వాసితులకు న్యాయం చేయమని నిరసన తెలియజేస్తామన్నందుకు గత 3 రోజుల నుండి మా పార్టీ నాయకులు, సానుభూతిపరుల ఇళ్ళపై దాడిచేసి సిపియం జిల్లా కార్యదర్శి భవిరి కృష్ణమూర్తితో పాటు 14 మందిని అరెస్టు చేసి పాతపట్నం పోలీసు స్టేషన్‌కు తరలించారు. 24 గంటలు గడిచినా విడుదల చేయలేదు. అంతేగాకుండా మా నాయకులకు సంబంధం లేని పాతకేసులను అక్రమంగా బనాయిస్తున్నారు. ప్రజాసమస్యలకోసం ప్రజాస్వామ్యయుతంగా ఆందోళన చేసే మా పార్టీపై జిల్లా పోలీస్ యంత్రాంగం కక్షగట్టి ఉద్దేశపూర్వకంగా కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నారు. ఇది సమంజసం కాదు.

కాబట్టి జిల్లావ్యాపితంగా విధించిన సెక్షన్ 30ని ఎత్తివేయాలని, అరెస్టు చేసిన సిపిఐ(యం) నాయకులను వెంటనే విడుదల చేయాలని, అక్రమంగా పెట్టిన కేసులు రద్దుచేయాలని కోరుతున్నాం.

**(వి. వెంకటేశ్వర్లు)**
రాష్ట్ర కమిటీ సభ్యులు

**(వై. వెంకటేశ్వరరావు)**
రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు